# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పడగొట్టేవారు.. కొట్టారు



భారత్‌లో టెస్టు మ్యాచ్ అనగానే దృష్టంతా రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాల మీదే ఉంటుంది. ఎన్నో ఏళ్ల నుంచి ఈ జోడీనే బంతితో ప్రత్యర్థి జట్ల పతనాన్ని శాసిస్తూ జట్టుకు ఎన్నో విజయాలు అందిస్తోంది.

## గోవాలో జానీ మాస్టర్ అరెస్ట్



**హైదరాబాద్:** కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీబాషాను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసు బృందం గోవాలోని లాడ్జిలో అతడిని అదుపులోకి తీసుకుంది. అక్కడి కోర్టులో హాజరు పరిచి నగరానికి తీసుకొస్తున్నారు. నేరుగా ఉప్పరపల్లి కోర్టులో జానీ మాస్టర్‌ను హాజరుపరిచే అవకాశముంది. తనపై - 2వ పేజీలో





# రూ.100 కోట్లు

## 150 ఎకరాలు స్కిల్ యూనివర్సిటీకి కేటాయించాం

### కార్పస్ ఫండ్ ఏర్పాటుకు, భవనాల నిర్మాణానికి చొరవ చూపాలి

### బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

### ముఖ్యమంత్రి ఆలోచనల్లో దార్శనికత: ఆనంద్ మహీంద్ర

**హైదరాబాద్:** రాష్ట్రంలో యువతకు వేర్వేరు అంశాల్లో నైపుణ్య శిక్షణ అందించడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డు'తో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నైపుణ్య విశ్వవిద్యాలయంపై తన ఆలోచనలు పంచుకున్నారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ సంస్థలు ఈ విశ్వవిద్యాలయంలో భాగస్వామ్యం వహించాలని సీఎం పిలుపునిచ్చారు. యువతకు నైపుణ్యాలు - మిగతా 2వ పేజీలో

## అక్టోబరు 2 నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తులు

### సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్త కార్డుల కోసం అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. రేషన్‌కార్డుల జారీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదర్ రాజనర్సింహలతో కలిసి ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. కార్డుల జారీకి పటిష్ఠ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్‌కార్డులు ఇవ్వాలని తెలిపారు. రేషన్‌కార్డుల విధివిధానాలు, డిజిటల్ కార్డుల విషయమై మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్‌రాజ్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాలలకు సరిపడా నిధులు.. నియామకాలు

### ఈఎంఆర్‌ఎస్‌లను సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సిరిసిల్ల-కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట:** "అన్నంలో రోజూ రాళ్లు వస్తున్నాయి.. మూత్రశాలలకు నల్లాలు అమర్చినా వాటిలో నీళ్లు రావడం లేదు.." అంటూ మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల(ఈఎంఆర్‌ఎస్) విద్యార్థులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వద్ద తమ సమస్యలు ఏకరవు పెట్టారు. ఇన్ని సమస్యలుంటే మీరంతా ఏం చేస్తున్నారంటూ ప్రిన్సిపల్, అధ్యాపక బృందంపై అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం - మిగతా 2వ పేజీలో

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

- 20 నుంచి 45 నిమిషాల్లో వైద్య చికిత్స అందేలా కార్యాచరణ
- గోల్డెన్ అవర్‌లో చికిత్స అందేలా ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటు
- నర్సంపేటలో జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర రాజనర్సింహ



**వరంగల్/నర్సంపేట:** ఏ ప్రభుత్వానికైనా మొదటి ప్రాధాన్యంగా విద్య, వైద్యం ఉండాలి.. అవి అమలు చేసేదిశగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో రూ.183 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, వైద్య కళాశాలను గురువారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెడికల్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేశామని వెల్లడించారు. 7 వేల మందికి నర్సింగ్ పోస్టింగ్‌లు ఇచ్చామని, త్వరలో ఇంకో 2,500 మందికి పోస్టింగ్ ఇచ్చే దిశగా నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. 'సామాన్యులకు ఎక్కడి నుంచైనా 20 నుంచి 45 నిమిషాల్లో వైద్యచికిత్స అందేవిధంగా ప్రాథమిక, ఏరియా, జిల్లా ఆస్పత్రులను నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నాం. సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా 108, 104, 102 ఆరోగ్యశ్రీ ట్రస్టు లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. 2004 నుంచి ఇప్పటివరకు ట్రీట్‌మెంట్ ప్రొసీజర్ చార్జెస్ గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. కానీ మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే 40 శాతం పెంచింది. దానికోసం రూ.4,000 కోట్లు అదనంగా ఖర్చు చేశాం'అని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన గంట (గోల్డెన్ అవర్)లోపు వైద్యం అందించే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి జరిగిందని, రూ.46వేల కోట్ల ఈ ప్రాజెక్టులో రూ.15 వేల నుంచి రూ.20 వేల కోట్లు పక్కదారి పట్టాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా, 53 శాతం ఇళ్లకు మంచినీరు అందడం లేదనే భయంకరమైన విషయాలు వెలుగు చూశాయని వెల్లడించారు. ఈ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజల కోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, డాక్టర్ మురళీనాయక్, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డీఎంఈ వాణి పాల్గొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదలకు వైఎస్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి అధిక ప్రాధాన్యం ఇచ్చారని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అంతే ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు.



## కాళేశ్వరంపై నాటి మంత్రివర్గ నిర్ణయాలు కావాలి.. తీర్మానాలు ఇవ్వండి

### ప్రభుత్వాన్ని కోరిన జస్టిస్ ఘోష్ కమిషన్

**హైదరాబాద్:** కాళేశ్వరంపై న్యాయ విచారణను జస్టిస్ పీసీఘోష్ కమిషన్ వేగవంతం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా క్యాబినెట్ రూల్‌బుక్ అందజేయాలని ప్రభుత్వాన్ని కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్.. ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. మరోవైపు కీలకమైన వివరాల - మిగతా 2వ పేజీలో

## ప్రజాభవన్ చుట్టూ కంచెలు ఎందుకు?

### రుణమాఫీ కోరితే రైతులను అరెస్టు చేస్తారా: కేటీఆర్

### ప్రజాభవన్‌కు రైతులు వస్తుంటే భయమెందుకు



**హైదరాబాద్:** రుణమాఫీ కోరుతూ ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన రైతులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. 'రుణమాఫీ కోరుతూ చలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన రైతులను బుధవారం రాత్రి నుంచే అక్రమంగా అరెస్టు చేసి దొంగలు, ఉగ్రవాదుల్లా పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణం. పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులను పోలీసులు బేషరతుగా విడుదల చేయాలి. రుణమాఫీపై హామీ ఇచ్చి మోసం చేసినందునే రైతులు ఆందోళన చేస్తున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా రైతులు సంఘటితమై చేస్తున్న ఉద్యమం ఆగదు. దుగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదు' అని కేటీఆర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**శిశు మరణాలపై కమిటీ వేస్తాం**

గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై ప్రభుత్వం - 2వ పేజీలో

## ఎంపీ రఘునందన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు

### న్యాయవ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ లేఖ రాసిన న్యాయమూర్తి

### కోర్టు ధిక్కరణ పిటిషన్‌గా పరిగణించిన హైకోర్టు

**హైదరాబాద్:** మీడియా సమావేశంలో న్యాయవ్యవస్థపై మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. సమాజంలో న్యాయవ్యవస్థ గౌరవానికి, ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారంటూ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు రాసిన లేఖను హైకోర్టు సుమోటో క్రిమినల్ కోర్టు ధిక్కరణ పిటిషన్‌గా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. కోర్టు ధిక్కరణగా ఎందుకు పరిగణించరాదో వివరణ ఇవ్వాలంటూ ఎంపీ రఘునందన్‌రావుకు నోటీసులు జారీ చేసింది. న్యాయమూర్తి రాసిన లేఖలో... "కూల్చివేతలపై ఎన్-కన్వెన్షన్ న్యాయవాది హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా స్టే ఇస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో - మిగతా 2వ పేజీలో

## మరింత బలంగా హైడ్రా..

### నేడు క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు

**హైదరాబాద్:** నీటి వనరుల ఆక్రమణలు, అక్రమ కట్టడాల తొలగింపునకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ భూ ఆక్రమణ చట్టం-1905కు సవరణ చేసి కొత్త చట్టాన్ని తీసుకురావాలని భావిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా హైడ్రా పటిష్ఠానికి అవసరమైన నిర్ణయాలను క్యాబినెట్ ఆమోదించనుంది. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా పలు శాఖల్లోని చట్టాల్లో సవరణలు తీసుకురానున్నట్లు - మిగతా 2వ పేజీలో

# రేవంత్ నేరపూరిత వ్యాఖ్యలను అరికట్టండి

**కేసీఆర్‌పై సీఎం చేస్తున్న అసభ్య వ్యాఖ్యలపై స్పందించండి**

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీకి హరీశ్‌రావు లేఖ**



**హైదరాబాద్:** 'మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులపై సీఎం రేవంత్‌రెడ్డి ఉపయోగిస్తున్న అసభ్యకర భాష, నేరపూరిత వ్యాఖ్య లపై కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు డిమాండ్‌చేశారు. రేవంత్ వ్యాఖ్యలను అరికట్టడంలో కాంగ్రెస్ అధిష్టానం ద్వంద్వ వైఖరి అవల ంబిస్తోందన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నేత రాహుల్‌కు హరీశ్‌రావు గురు వారం బహిరంగ లేఖ రాశారు. 'కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం. రాహుల్ తీవ్రవాది అంటూ బీజేపీ చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్.. రేవంత్‌పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఢిల్లీలో ఒక నిబంధన, గల్లీలో మరో నిబంధన అన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహ రిస్తోంది. రేవంత్ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న రేవంత్‌పై కఠినచర్య లు తీసుకోవాలి'అని హరీశ్ లేఖలో డిమాండ్ చేశారు.

**రుణమాఫీ కోరితే నిర్బంధిస్తారా?**

'ఆంక్షలు, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజాపాలన అంటూ డబ్బాకొట్టుకుంటున్న రేవంత్ ప్రభుత్వం రుణమాఫీ కోరిన రైతులను నిర్బంధిస్తోంది. ప్రజాభవన్ చుట్టూ కంచెలు, ఆంక్షలు ఎందుకు? ప్రజాభవన్‌కు రైతులు తరలివస్తుంటే సీఎం ఎందుకు భయ పడుతున్నారు? రుణమాఫీపై మాట తప్పినందుకు అది రేవంత్ ప్రభుత్వానికి ఉరితాడుగా మారుతుంది'అని హరీశ్‌రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# కులగణన చేసి తీరుతాం

**మహేశ్‌కుమార్‌గౌడ్ సన్మానసభలో మంత్రి పొన్నం**




**గన్‌ఫౌండ్రీ(హైదరాబాద్):** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరిగే విధంగానే రిజర్వేషన్లు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం రవీంద్రభారతిలో మాజీ ఎంపీ వి.హన్మంతరావు ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ కులగణనకు అంతా సిద్ధంగా ఉందని, దీనికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఎవరెంత అరిచి గీ పెట్టినా రాష్ట్రంలో కులగణన చేయడం ఖాయమని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ చెప్పిన మాటలకు అనుగుణంగానే అసెంబ్లీలో తీర్మానం చేశామని, వెనువెంటనే బీసీ కమిషన్‌ను కూడా నియమించామని గుర్తు చేశారు. కులగణనకు వ్యతిరేకంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఇదే పార్లమెంట్‌లో కులగణన తీర్మానం చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజ లు బీజేపీ అసలు స్వరూపం తెలుసుకోకపోతే రాబోయేతరాలకు నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యంగా ఉండి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# దానం నాగేందర్‌పై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు



**హైదరాబాద్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీజేపీ మహిళా మోర్చా నేతలు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌పై దానం అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సినిమాల్లో పిచ్చి వేషాలు వేసుకునే కంగనా రనౌత్‌కు రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు లేదంటూ దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, కంగనా రనౌత్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మహిళా మోర్చా ఆందోళనకు దిగింది. కంగనాపై చేసిన వ్యాఖ్యలకు దానం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గాంధీ భవన్ మెట్రో స్టేషన్ వద్ద బీజేపీ మహిళా మోర్చా మెరుపు ఆందోళన చేపట్టింది. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో నిరసనకు దిగింది. ఈ క్రమంలోనే దానం నాగేందర్ దిష్టి బొమ్మ దహనం చేశారు బీజేపీ మహిళా మోర్చా మహిళా నేతలు. దానం చేసిన వ్యాఖ్యలు మహిళల్ని కించపరిచే విధంగా ఉన్నాయని మహిళా నేతలు మండిపడ్డారు. దీనిలో భాగంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మహిళలను కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదు. బాధ్యతగల ఎమ్మెల్యేగా చౌకబారు వ్యాఖ్యలు తగదు. దానం నాగేందర్ క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

# గోవాలో జానీ మాస్టర్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేశారు.

బాధితురాలి ఫిర్యాదులో ఏముందంటే..: "2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పనిచేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో అనేకమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు.

# రూ.100 కోట్లు, 150 ఎకరాలు కేటాయించాం

మొదటి పేజీ తరువాయి

నేర్పించి, ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్య వర్సిటీకి 150 ఎకరాల స్థలం, రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిర్వహణకు అవసరమయ్యే కార్పస్ ఫండ్ ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు రావాలని కోరారు. విశ్వవిద్యాలయంలో భవనాల నిర్మాణానికి చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ భవనాలకు సంస్థల లేదా దాతల పేర్లు పెట్టాలని అధికారులకు సూచించారు.

**పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ**

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "డిగ్రీ, పీజీ పట్టాలు ఉంటే సరిపోదు. ఏటేటా లక్షల మంది యువత డిగ్రీలు, పీజీలు, ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్నారు. అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన లక్షల మంది యువత ఏదోఒక ఉద్యోగం ఇప్పించాలంటూ మా వద్దకు వస్తున్నారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉంది. వివిధ రంగాలతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యం. అందుకే స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేశాం. మా ఆలోచనను వీలైనంత వేగంగా ఆచరణలోకి తెచ్చాం. ఇకపై స్కిల్ యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నాం. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న ఆయన.. యూనివర్సిటీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తారనే నమ్మకం ఉంది. మా ప్రభుత్వం ఇప్పటినుంచి 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటుపై దృష్టి సారిస్తుంది. దాదాపు 200 ఎకరాల్లో క్రీడా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతాం. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు బంగారు పతకం సాధించాలన్న లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తాం. ఈ వర్సిటీ



అభివృద్ధిలో పాలుపంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆర్థిక సహకారానికి మించి.. రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలి. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలి" అని కోరారు.

**గమ్యస్థానంగా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు**

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. హైదరాబాద్‌ను పెట్టుబడులకు ప్రపంచస్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. కొత్తగా 'ఫ్యూచర్ సిటీ' నెలకొల్పుతున్నామని, ఇప్పటికే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ' ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు.

**యువతను తీర్చిదిద్దుదాం: ఆనంద్ మహీంద్ర**

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని, భవిష్యత్తు తరానికి నైపుణ్యమున్న యువతనే తీర్చిదిద్దుదామని స్కిల్ యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు. "సీఎం రేవంత్‌రెడ్డి మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని నన్ను ఆయన కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చింది. సాధారణంగా ప్రభుత్వాలు రాయితీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయి. యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉంది. తెలంగాణలోనే అతిపెద్ద యూఎస్ కాన్సులేట్ ఉంది. ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళుతున్నారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదు. ముఖ్యమంత్రి కల నిజం కావాలి. ఆయన ఆశయం నెరవేరాలి" అని ఆనంద్ మహీంద్ర ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, యూనివర్సిటీ బోర్డు కో-ఛైర్మన్ శ్రీనిరాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్ల, సతీశ్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు బీవీఆర్ మోహన్‌రెడ్డి, నారా బ్రాహ్మణి, రాజేశ్ పొన్నూరు, ఝాన్సీరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు.


**వచ్చే నెల నుంచే కోర్సులు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. దసరా తర్వాత అక్టోబరులో కోర్సులను ప్రారంభించనున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించింది. 'ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా' భవనంలో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్‌కేర్, ఈ-కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. వీటి నిర్వహణకు అపోలో, ఏఐజీ, లెన్స్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ సంస్థలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# నాటి మంత్రివర్గ నిర్ణయాలు.. తీర్మానాలు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

సేకరణలో కమి షన్ నిమగ్నమైనట్లు తెలిసింది. డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజె క్టును పునరాకృతి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడంతో పాటు ప్రాణహిత ప్రాజెక్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాల వివరాలను కోరినట్లు తెలిసింది. దీంతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులకు సంబంధించి కూడా తీర్మానాలను కోరినట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అయితే దీనిపై తమకు సమాచారం లేదని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక త్వరగా అందేలా చూడటంతో పాటు, గతంలో నీటిపారుదలశాఖ నుంచి కోరిన సమాచారం కూడా ఇవ్వాలని కమిషన్ కోరినట్లు తెలిసింది. గురువారం జస్టిస్ ఘోష్ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమావేశమయ్యారు. నీటిపారుదలశాఖ నుంచి రావలసిన సమాచారం గురించి చర్చకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రికార్డులను అందజేయాలని రెండు నెలల కిందట కమిషన్ కోరిందని, దీనిపై నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాసి సమాచారం ఇమ్మన్నట్లు సమాచారం అందింది తప్ప, కోరిన వివరాలు ఇప్పటివరకు అందించలేదని కూడా కమిషన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలియవచ్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు కూడా తాజాగా ఓ లేఖ రాసినట్లు సమాచారం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల కూడా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కోరగా ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి



జరిగిన అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఇలా అన్ని అంశాలపైన ఉన్న రికార్డులన్నీ అందజేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం.

**అఫిడవిట్లు ఇచ్చిన అందరినీ క్రాస్ ఎగ్జామినేషన్**

విచారణలో భాగంగా సుమారు 65 మంది న్యాయవిచారణ కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేశారు. ఇందులో ఇంజినీర్లతో పాటు ఐఏఎస్ అధికారులు, గుత్తేదారులు ఉన్నారు. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ కూడా ఇటీవల అఫిడవిట్ ఇచ్చినట్లు తెలిసింది. వీరందరినీ క్రాస్ ఎగ్జామినేషన్‌కు పిలవనున్నట్లు తెలిసింది. వీరు ఎక్కువమంది ఉన్న నేపథ్యంలో కమిషన్ ఓ న్యాయవాదిని కూడా నియమించుకొనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

**కాళేశ్వరం క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలివ్వండి**

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను నీటిపారుదలశాఖ కోరింది. 2015 నుంచి ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను వెంటనే ఇవ్వాలని ఈఎన్‌సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎన్.శంకర్ ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో ఈ వివరాలు అడిగినట్లు తెలిసింది.

# విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకోండి

**సమస్యలపై ముగ్గురు కేంద్ర మంత్రులతో తుమ్మల భేటీ**

**దిల్లీ:** రాష్ట్రంలోని పలు సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఇక్కడ ముగ్గురు కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. దిల్లీలోని భారతమండపంలో ప్రారంభమైన ప్రపంచ ఆహారసదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఆయన తెలంగాణకు సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాస్వాన్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణభవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. "పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి ఆదిలాబాద్, వరంగల్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్ విమానాశ్రయాల నిర్మాణంపై వేగంగా చర్యలు తీసుకోవాలని కోరా. కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు స్థలం ఇచ్చినా ఇంతవరకూ ముందుకు పోలేదని చెప్పా. ఆయన వెంటనే కార్యదర్శిని పిలిచి పది రోజుల్లోనే క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి తెలంగాణలో జరిగిన వరద నష్టాన్ని భర్తీచేసేందుకు కేంద్ర సాయం కోరా. ఆయిల్‌పామ్‌కు టన్నుకు కనీసం రూ.25 వేల మద్దతుధర కల్పించాలని విజ్ఞప్తి చేశా. ఆయన సానుకూలంగా స్పందించి.. దీనిపై అధికారులతో వచ్చి వివరాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర ఆహారశుద్ధి, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్‌ను కలిసి తెలంగాణలో వీలైనన్ని ఎక్కువ ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేయాలని కోరా. ప్రతిపాదనలు పంపితే మద్దతిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అని వివరించారు.



వచ్చే నెలలో రాష్ట్రంలో పంటల బీమా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రూ.2 లక్షలకు మించి అప్పు ఉన్న రైతులు.. ఆ పై మొత్తాన్ని చెల్లించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాల్లో రుణమాఫీకి సంబంధించి రూ.2 లక్షలు జమ చేస్తుందని చెప్పారు. ఇందుకు అవసరమైన రూ.12 వేల కోట్లను ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే కేబినెట్‌లో చర్చించి షెడ్యూల్‌ను ప్రకటిస్తామన్నారు. ఇప్పుడిప్పుడే కుటుంబాలు నిర్ధారణ అయిన 3.5 లక్షల ఖాతాలకు చెల్లింపులు చేస్తే రూ.2 లక్షల్లోపు రుణాలన్నీ మాఫీ అయిపోతాయని వివరించారు.

**ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఆహ్వానం..**

ఆహారసదస్సు సందర్భంగా మంత్రి తుమ్మల లులుగ్రూప్ ఛైర్మన్ యూసుఫ్ అలీ, మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్, బీఎల్ ఆగ్రో ఎండీ నవనీత్ రవికర్‌లతోపాటు పలువురు ఆహారశుద్ధి పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని ఆహ్వానించారు.

# మరింత బలంగా హైడ్రా..

మొదటి పేజీ తరువాయి

సమాచారం. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను ఆమోదించే అవకాశాలున్నాయి. దీంతో పాటు కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును, తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును, హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఖరారు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోనుంది. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవడం, కేంద్రానికి జరిగిన నష్టంపై నివేదికను పంపించడం, నిధులు కోరడం.. తదితర అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనుంది.

# ఎంపీ రఘునందన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 24న ఎంపీ రఘునందన్‌రావు మీడియా సమావేశం నిర్వహించి న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఇదే ఎన్-కన్వెన్షన్‌ను కూల్చేయాలంటూ 2014లో ఇదే హైకోర్టులో మరో న్యాయమూర్తి ఆదేశాలివ్వగా దానికి విరుద్ధంగా ప్రస్తుతం స్టే ఇచ్చారని ఆరోపించారు. జడ్జీలు కళ్లకు గంతలు తీసి చుట్టూ జరుగుతున్నవాటిని గమనించి ఉత్తర్వులు జారీ చేయాలని విమర్శించారు. రఘునందన్ న్యాయవ్యవస్థను ధిక్కరించేలా మావేశాలు నిర్వహిస్తున్నా విస్మరిస్తే కోర్టు ప్రతిష్ఠ మసకబారుతుంది" అని వివరించారు.

# ఏకలవ్య పాఠశాలలకు సరిపడా నిధులు.. నియామకాలు

మొదటి పేజీ తరువాయి

మరిమడ్ల, ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏక లవ్య పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. నిధులు సమకూర్చి నియామకాలు జరి గేలా చూస్తామన్నారు. మరిమడ్ల పాఠశాలలో బండి సంజయ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. మీరు పెద్ద య్యాక ఏం కావాలనుకుంటున్నారని అడిగారు. ఈ సం దర్భంగా 9వ తరగతిలోని ఆకాశ్ అనే విద్యార్థి తహసీ ల్దారు అవుతానని చెప్పగా.. ఎందుకని అడిగారు. మా ఊళ్లో భూములన్నీ దోచుకుంటున్నారని, తాను తహసీల్దారై వాటన్నింటినీ కాపాడతానని చెప్పడంతో శభాష్ అని మెచ్చుకున్నారు.

# ప్రజాభవన్ చుట్టూ కంచెలు ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. సమస్యపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై బీఆర్ఎస్ తరఫున నిజ నిర్ధారణ కమిటీ నియమిస్తామన్నారు. ఈ కమిటీ గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, ప్రజలకు నివేదిస్తుందని చెప్పారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా తాము ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వం స్వీకరించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమీక్ష చేసి వైద్యంలో నాణ్యత పెరిగేలా చూడాలన్నారు. గాంధీ ఆసుపత్రిలో అనుభవం కలిగిన వైద్యులను బదిలీ చేయడం వల్లే చికిత్సకు ఆటంకం ఏర్పడిందన్నారు.

# మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి

## ములుగులో అక్టోబర్ 26న మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మీటింగ్



బంజారాహిల్స్ : మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశం అక్టోబర్ 26వతేదీన ములుగు (గజ్వేల్) మల్లక్కపేటలోని వీపీజే ఫంక్షన్ హాలులో జరుగుతుంది

మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ జిల్లా బాధ్యులు, జిల్లా అధ్యక్షులు గురువారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు, సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో గురువారం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా, కౌన్సిల్ సభ్యులు వీరమల్ల ప్రకాష్,సీ.విఠల్,మీసాల చంద్రయ్య ఎర్రా నాగేంద్ర బాబు,కొత్త లక్ష్మణ్ పటేల్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు.

మున్నూరుకాపు ప్రముఖుల సమక్షంలో సంఘం రాజ్యాంగం మాదిరిగా రూపొందించుకున్న నియమావళి (బైలా)ని అనుసరించి క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగుదామని... రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపులందరం మరింత ఐకమత్యతను చాటి చెప్పాలని సమావేశం నిర్ణయించింది. కాగా,సంఘం సంస్థాగత ఎన్నికలు వచ్చే ఏడాది మే మాసంలో ఉన్నందున,దాని కంటే ముందు వచ్చే నెల అక్టోబర్ 26న ములుగు (గజ్వేల్)లో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని అపెక్స్ కౌన్సిల్ నిర్ణయించింది. దీనిని దిగ్విజయం చేసేందుకు గాను జిల్లా బాధ్యులను అపెక్స్ కౌన్సిల్ నియమించి, ఇందుకు సంబంధించిన పత్రాలను వారికి అందజేసింది.

బాధ్యులుగా నియమితులైన వాళ్లు ఆ యా జిల్లాలలో క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించాల్సి ఉంటుంది. సంఘం జిల్లా కార్యవర్గం, అసెంబ్లీ నియోజక వర్గాల, మండల కో-ఆర్డినేటర్ లేదా మండల శాఖల అధ్యక్షులు, కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ మున్నూరు కాపు కులానికి చెందిన ఏంపీలు, ఏమ్మెల్సీలు, ఏమ్మెల్యేలు, మాజీ ఏంపీలు, మాజీ ఏమ్మెల్సీలు, మాజీ ఏమ్మెల్యేలు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులందరూ ములుగులో జరిగే స్టేట్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే విధంగా ముందుకు సాగాలని బాధ్యులుగా నియమితులైన వారికి అపెక్స్ కౌన్సిల్ పలు సూచనలు చేసింది, సలహాలిచ్చింది.



స్టేట్ కౌన్సిల్ మీటింగులో అపెక్స్ కౌన్సిల్‌కు సేవలందించిన గంగుల కమలాకర్,అపెక్స్ కౌన్సిల్ గౌరవ ఛైర్మన్ గా నియమితులైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రలతో పాటు ఎంపీలు, ఏమ్మెల్సీలు, ఏమ్మెల్యేలను సన్మానిస్తారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సంఘం ప్రముఖులు బత్తుల సిద్దేశ్వర్, ఆకుల గాంధీ, చల్లా హరిశంకర్, జుట్టు అశోక్,కూసం శ్రీనివాస్,ఆవుల రామారావు, పుట్ట కిషోర్, గాజుల మహేందర్ ,వాసుదేవుల వెంకటేశ్వర్లు, బండి పద్మ, ఆర్వీ మహేందర్, వేల్పుల శ్రీనివాస్, ఉప్పు రవీందర్, పర్వతం సతీష్ తదితరులు పాల్గొన్నారు.







## పోలీసులు తనకు రక్షణ కల్పించాలి

### తనపై దాడి చేసేందుకు కుట్ర



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19( వాయిస్ టుడే) రహమత్ నగర్ ఇంద్రానగర్ జంగయ్య బస్తీలో ఓ వ్యక్తి తనకు ప్రాణహాని ఉందని మీడియా సమావేశం మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నాడు. జంగయ్య బస్తీకి చెందిన రాథోడ్ రవి మాట్లాడుతూ.. పల్లపు మల్లేష్, ఓర్సు శ్రీను అనే వాళ్ల దగ్గర తాను 2021 లో జంగయ్య బస్తీలో ఇల్లు కొనుగోలు చేశానన్నారు. ఓర్సు శీను, పల్లపు మల్లేష్ లు ఆ ఇల్లు నీది కాదంటూ బెదిరింపులకు గురి చేయడంతో గత 13వ తేదీన బోరబండ పోలీస్టేషన్లో వారిపై ఫిర్యాదు చేశానన్నారు. ఇన్నాళ్లకు తరువాత ప్రస్తుతం అన్నదమ్ములే నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని పోలీసులకు రక్షణ కల్పించాలని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. మొగులయ్య దగ్గర కొనుగోలు చేసిన ఇంటిని మరో ఇద్దరు సోదరులు బలవంతంగా కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. ఈ విషయంపై ఈనెల 13వ తేదీన బోరబండ పోలీస్టేషన్లో తాను ఫిర్యాదు సైతం చేశామన్నారు. వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని కోపంతో తనను ఎట్లాగైనా ఇంటి నుండి కాళీ చేయించాలనే ప్రయత్నంలో భాగంగా వారు నుండి నాకు ప్రాణహాని ఉందని భయంతో. పోలీసులు తనకు రక్షణ కల్పించాలని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు

## మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా ఇంచార్జ్‌గా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియామకం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) మూన్నురుకాపుల సమావేశం గురువారం యం పి వద్ది రాజు రవిచంద్ర నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ విట్టల్,వి ప్రకాష్, మాజీ మంత్రి జోగు రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ మీసాల చంద్రయ్య సమక్షంలో ఈ మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ గా పర్వత సతీష్ కుమార్ పటేల్ నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నన్ను మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ కి మరియు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా లోని కుల బాంధవ్యులందరిని కులాన్ని బలోపితం చేయుటకు యువతను ముఖ్యంగా మహిళలను ఏకం చేసి ఒకే వేదిక పైకి తేవడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు.

# చిరస్మరణీయులు సింగిరెడ్డి మాధవ రెడ్డి





## 15వ వర్ధంతి సందర్భంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 19 మేడిపల్లి : మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తండ్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ ఉద్యమకారులు, స్వర్గీయ సింగిరెడ్డి మాధవ రెడ్డి, 15 వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని మాధవ రెడ్డి చౌరస్తా వద్ద ఉన్న వారి విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమానికి హాజరై పూలు వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు వెంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ డైరెక్టర్ లు ఎర్ర అయిలేష్ యాదవ్ మరియు పవన్ గౌడ్ నాదం గౌడ్, శారద గౌడ్ అజయ్ రెడ్డి మరియు వివిధ మండలాల అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యువకుడిని బలి కొన్న జెపి హాస్పిటల్

**డి.ఎం.హెచ్ ఓ కుర్చీకే పరిమితమా..?**

**ఈ నెలలో ఇది రెండో మరణం గత నెలలో ఒక మరణం..!**

**ఎన్ని మరణాలు జరిగిన పట్టించుకోని అధికారులు..!**

**మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ హాస్పిటల్ ముందు బాధితుడి కుటుంబ సభ్యుల ఆందోళన..!**



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 19 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా,మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జే పి హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్యం హాస్పిటల్ యాజమాన్యం పనితీరుతో 32 సంవత్సరాల యువకుడు ప్రాణంలు కోల్పోయిన సంఘటన పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జేపీ హాస్పిటల్ లో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ కు చెందిన పంజాల అజయ్ (32) తండ్రి రవి, ముత్తు వెల్లి గూడా లో నివాసం ఉండే తన సోదరి ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడ్డాడు.స్థానిక డాక్టర్ల సూచన మేరకు జేపీ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయగా శస్త్ర చికిత్స చేసి ఐసియు లో ఉంచారు. ఆపరేషన్ సక్సెస్ అయింది 42 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని చెప్పిన వైద్యులు, అకస్మాత్తుగా పేషెంట్ మరణించాడని తెలుపడంతో ఒక్కసారిగా అయ్యో మయం అయిన బంధువులు వైద్యుల నిర్లక్ష్యంతోనే అజయ్ చనిపోయాడని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు హాస్పిటల్ ముందు నిరసన తెలిపారు.



## బోడుప్పల్ 1వ డివిజన్‌లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

### పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 19 బోడుప్పల్ : బొడుప్పల్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత హి సేవా-2024 పక్షం రోజుల కార్యక్రమాల్లో భాగంగా 1వ డివిజన్ పోచమ్మ చెరువు వద్ద కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎమ్.కమలాకర్, జవాన్ వినోద్, కాలనీవాసులు, ప్రజలు కలిసి చేత్తను తొలగించె కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదుపరి పోచమ్మ చెరువులో పడవేసిన గణేష్ నిమర్జన వ్యర్థాలను అందరు కలిసి తొలగించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఆవరణం లో కార్పొరేటర్ బింగి జంగయ్య, కాలనివాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞను నిర్వహించారు. విద్యార్థులచె పాఠశాల ఆరణంలో మానవహారం చెప్పట్టి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నరేష్, స్వచ్ భరత్ మిషన్ కోఆర్డినేటర్ మల్లేష్, మహేందర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మిలద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ) రాహేమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్‌లోని మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా గురువారం రోజున మిలద్ ఉన్ నబీ భాగంగా ప్రజలకు శాంతి కలగాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున షీల్లా లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహమత్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి గారు హాజరై ముస్లిం సోదరులు తో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరికీ మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవాళికి గొప్ప సందేశం ఇచ్చారన్నారు. భారత్ దేశంలో కులమత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి మెలసి ఉంటారన్నారు. సమాజంలో పరమత సహనం ఉండాలి పదిమంది కోసం బతకాలి అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## సాయిబాబా నగర్ గణేష్ రెండు లక్షల 5 వేల రూపాయలకి లడ్డు వేలం పాట

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19( వాయిస్ టుడే): బోరబండ బంజారా నగర్ లవ్లీ తిరంగా యూత్లో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బడిన భారీ వినాయకుని దగ్గర లడ్డుని రెండు లక్షల 5000 రూపాయలకు ఎస్ నవీన్ నాయక్ ఎస్ కమల నాయక్ ఎస్ సురేష్ నాయక్ వారు కొనడం జరిగినది యూత్ సభ్యులు జి ధనవీర్. ఏం రాము నాయక్. చందు. మహేష్ రెడ్డి. దుర్గేష్ నాయక్ .నర్సింగ్ నాయక్. మహేందర్ గుప్తా నరేష్ అన్సరాజ్ బాలరాజ్ పరశురాం సాంసంగ్ సాగర్ వెంకటేష్ పాల్గొనడం జరిగింది.



## మిలాద్ ఉన్ నబీ భారీ ర్యాలీ

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 19( వాయిస్టుడే): మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలకు ఘనంగా జరుపుకునే క్రమంలో ఆయన చేసిన బోధనలు గుర్తు చేసుకుంటూ బోరబండ నుండి యూసఫ్ గూడ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా ఎక్కడికక్కడ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. శ్రీరామ్నగర్ లో జరిగిన ర్యాలీలో వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ మరియు మాజీ పార్లమెంట్ అభ్యర్థి మరియు జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అజరుద్దీన్ ఈ కార్యక్రమంలో సయ్యద్ హుస్సేన్. సయ్యద్ సజ్జాత్ .నయీమ్. సులేమాన్. ఇంతియాజ్. నరేష్ సులేమాన్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హెల్త్ కమిటీ రాష్ట్ర మెంబర్‌గా సి.హెచ్. శ్రీనివాస్



ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) హెల్త్ కమిటీ రాష్ట్ర సభ్యులుగా సి.హెచ్. శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ)అధ్యక్షులు శిగ శంకర్ ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా అంబర్ పేట్ కు చెందిన శ్రీనివాస్ 15ఏళ్లకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో హైదరాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులుగా పనిచేసారు. తనను రాష్ట్ర సభ్యులుగా నియమించడం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ కి , ప్రధాన కార్యదర్శి రాంనారాయణకి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) అధ్యక్షులు శిగ శంకర్ కి,ఇతర యూనియన్ పెద్దలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.

## రాష్ట్రం అన్ని వర్గాల ప్రజలు గణనాథుడి కృప వల్ల సుభిక్షంగా ఉండాలి

### మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం టెంపుల్ బస్ స్టాప్ లో పరిధిలోని కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయట పడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు,అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె చౌదరి , సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబి వేడుకల్లో ముస్లిం సోదరులు ర్యాలీ

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్19 (వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎల్లమ్మబండ లోని ఎన్టీఆర్ నగర్ ఉన్న దర్గా ప్రాంగణంలో ఫారూఖ్, ఖలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ముస్లిం సోదరులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ "మిలాద్–ఉన్– నబీ" శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రసాద్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, మూర్తుజా, కైసర్, మల్లేష్, షాహీద్ అలీ, షకీల్ మున్నా, ఖాజా మియా, ఇంతియాజ్, మౌలానా, బషీర్, అస్లాం, అహ్మద్, సుల్తాన్, ఇక్బాల్, సలీమ్, అలీ, హలీమ్, అంజాద్, షకీల్, పోశెట్టిగౌడ్, మహేష్, విలన్ శివ, షేక్ బీబీ, పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్ నబీ పండగ సందర్భంగా ముస్లిం సోదరుల ప్రధాన కూడళ్లలో ర్యాలీలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ప్రధాన రహదారుల్లో ముస్లిమ్ సోదరులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద మసీదు నుండి గురువారం మత పెద్దలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాటర్ బాటిల్స్ పళ్ రసాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఏసిపి ఎల్ రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, అస్లాం, అంజద్, అశోక్, ఆన్సర్, కుదుస్ పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్ట్ ల సమక్షంలో న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ భాసూరి సాయి జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో మంచితనానికి మారు పేరైన న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దినపత్రిక ఎడిటర్ భాసూరి సాయి జన్మదిన వేడుకలు గురువారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా కూకట్ పల్లి న్యూస్ ఎక్స్ ప్రెస్ విలేఖరి షబ్బీర్ మాట్లాడుతూ రాసే ప్రతి అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటుపడుతూ, సమాజానికి తమవంతు భాద్యతగా తీసుకోని మంచిని కోరే నిఖార్సైన మనిషి, నిజాన్ని నిర్భయంగా తన పెన్నునే గన్నుగా మార్చి పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న,సాయి అన్నకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పలు పత్రిక విలేఖర్లు పుట్టి నగేష్, శ్యామ్ సుందర్, అంజిబాబు నాగుల, నాగరాజు, ఓదెలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## సింగిరెడ్డి మాధవరెడ్డి 15వ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన: కొప్పిశెట్టి గంధం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తొలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు కీర్తిశేషులు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు గురువారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శ్రీనివాస్ గౌడ్ సుబ్బు నాయుడు రాజేష్ యాదవ్, రవి, చిట్టిబాబు చలపతిరావు, వీరాంజనేయ, షణ్ముఖం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో బీసీ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

### వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బీసీ నాయకులను అరెస్టులు చేయించడం దారుణం

### బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట / వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 19: నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విద్యార్థుల ఉపకార వేతనాలను చెల్లించాలని వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాల నుండి విద్యార్థుల ఉపకార వేతనాలు (ఫీజు రియేంబర్స్ మెంట్) లను ఇవ్వకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విధ్యార్ధులకు ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని నర్సంపేట కు వచ్చిన రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బిసి నాయకుల కు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి నర్సంపేట పోలీసు స్టేషన్ కు తరలించడం మరీ దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాది ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారనీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న వారిని పోలీసులతో అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అంటే ఇదేనా అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలను తక్షణమే పరిష్కరించి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నర్సంపేట కు వచ్చిన మంత్రులు వెళ్లిన తర్వాత స్వంత పూచికత్తుతో బిసి నాయకుల ను విడుదల చేశారని తెలిపారు.

## శిధిలమైన విగ్రహాల ను తొలగించాలి

### సిరికొండ విక్రమ్ కుమార్– మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్



తొర్రూర్, సెప్టెంబర్ 19 వాయిస్ టూడే: గణపతి నవ రాత్రి ఉత్సవాల ను పురస్కరించు కుని తొర్రూర్ పెద్ద చెరువు లో నిమజ్జనం చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహ శిథిలాల ను,పూజ సామాగ్రి ని చెరువు లో నుంచి తొలగించాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ తెలియ చేశారు.గురువారం తొర్రూర్ పెద్ద చెరువు ను వారు పరిశీలించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,పాస్టర్ ఆఫ్ ప్యారిస్ తొ తయారు చేసిన విగ్రహాల ను చెరువు లో వేయడం ద్వారా కరుగక పోవడం,చెరువు లోని నీరు కలుషిత అవ్వడం జరుగు తుంది,అని తెలియ చేశారు.దీంతో చెరువు లోని జల చరాలు మృత్యు వాత పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు నుండి వ్యవసాయ పొలాల కు వెళ్లే నీరు ద్వారా వ్యవసాయ భూముల లోని పంట లు దెబ్బ తినే అవకాశం ఉందన్నారు.రైతుల ను దృష్టి లో ఉంచు కొని నీటి లో ఉన్న గణేష్ ని విగ్రహ శిథిలాల ను డంపింగ్ యాడ్ కు తరలించాలని డిమాండ్ చేశారు.మట్టి విగ్రహాల పై అవగాహన కల్పించడం లో విఫలమైన అధికారులు కనీసం ఈ విగ్రహాలనైన చెరువు ల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## పల్లెల్లో గుడుంబా గుబాలింపు

### సారాయికి బానిసవుతున్న యూవత

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



దంతాలపల్లి సెప్టెంబర్10(వాయిస్ టుడే):–పల్లెల్లో గుడుంబా ఏరులై పారుతుంది అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ఉంది యూవత సారయికి బానిసై జీవితాలు కోల్పోతున్నారు.అభివృద్ధి కి పల్లెసీమలు పట్టు కొమ్మలు అంటారు కానీ ప్రజలను మత్తులోకి జార్చి తాగుడుకు బానిసలుగా చేసి ప్రజల ప్రాణాలు కోల్పోతుంటే గుడుంబా స్థావరాలపై ఉక్కు పాదం మోపవలిసిన అధికార యంత్రాంగం చోద్యం చేస్తున్నదని కనీసం గుడుంబా తయారు చేసే వారుకాని అమ్మకం చేసే వారు కానీ అధికార యంత్రాంగానికి దొరికినప్పుడు వారి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటే బాగుండేదని దొరికిన వారు అట్లా స్టేషన్ దాకా పోయి చుట్టాల ఇంటికి వెళ్లి వచ్చినట్టుగా తిరిగి వచ్చి మళ్ళీ అదే పనిగా వారు గుడుంబా దందా నడిపిస్తుంటే ఇది అధికార నిర్లక్ష్యం కాదా అని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఒక సంవత్సరానికి ఒక్కో గ్రామంలో ఐదు నుండి ఇరవై మంది దాకా ఈ గుడుంబా మత్తుకు బానిసలై అర్ధాంతరంగా మరణిస్తూ ఉంటే ఎన్నో కుటుంబాలు.పసి పిల్లలు, యువతులు బ్రతుకులు ఆగమై చావలేక బ్రతుకలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి అనుకూల మైన కార్యాచరణ చేపట్టి.ప్రజలకు ఇంకా అవగాహన కల్పించి ప్రభుత్వం గుడుంబా విషయంలో కఠిన మైన చర్యలు చేపట్టి సరైన నిర్ణయం తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.ఇందులో ముఖ్య విషయం ఏమిటంటే ఆడవారు కూడా గుడుంబా బానిసలై పోతున్నారు తస్మాత్ జాగ్రత్త.

# ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

## జాతీయ కరాటే పోటీలలో మెరిసిన మేలిమి బంగారం జన్ను కావ్య

## అంభినందించిన పట్టణ సిఐ వరగంటి రవి



జమ్మికుంట సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): దమ్ముక కామ్ షటోరియో కరాటే ఆధ్వర్యం లో ఈ నెల 15 ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకం తెలంగాణ కరాటే అసోసియేషన్ చైర్మన్ వసంత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్న సంధర్భంగా గురువారం రోజున జమ్మికుంట పట్టణ సీఐ రవి జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన కావ్య మెడలో బంగారు పతకాన్ని వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పట్టణ సీఐ రవి మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆడపిల్లలను బయటికి పంపించలేని తల్లిదండ్రులు ఉన్నప్పటికీ జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతి నగర్ లో నివాసముంటున్న జన్ను రమేష్ మాత్రం తన బిడ్డ కావ్యను నిర్భయంగా గత 8 నెలలుగా హుజురాబాద్ గ్లోబల్ షోటోకాన్ కరాటే డు ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ మాస్టర్ జలీల్ వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ ఇప్పించడం అభినందనీయం అని కొనియాడారు. కావ్య జాతీయ కరాటే పోటీలలోనే కాకుండా అంతర్ జాతీయ పోటీలలో పతకాలు తీసుకువచ్చి దేశం గర్వ పడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు,యువతి, యువకులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదద్రులు ఎంతో నమ్మకంతో స్కూల్స్, కాలేజీలకు పంపుతున్నప్పటికి కొంత మంది పిల్లలు జల్సాలు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు..

చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన స్పోర్ట్స్, గేమ్స్, కరాటే లాంటి నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో పాల్గొని తమ తల్లదండ్రులకే కాకుండా ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం కరాటే మాస్టర్ జలీల్ కావ్య తండ్రి జన్ను రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో.. అంతర్జాతీయ క్రీడాకారులు, గ్లోబల్ షోటోకాన్ కరాటే డూ ఇండియా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు

హుజూరాబాద్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గురువారం రోజు హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా విభాగం, మరియు ముస్లిమ్ మైనార్టి నాయకులతో కలిసి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై ఫిర్యాదు చేసారు. భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కానీ కేంద్ర మంత్రి అమిత్ షా కానీ తెలంగాణ రాష్ట్రమునకు సంబంధించిన బిజెపి నాయకులు మరియు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఇంకా తదితర నాయకులు కాంగ్రెసు పార్టీ అగ్రనాయకుడు, పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై చేసిన నిరాధరణమైన ఆరోపణలపై బిజెపి ప్రజా ప్రతినిధుల, నాయకులపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీని ఉద్దేశించి మీ నాన్నమ్మకు పట్టిన గతే మీకు పట్టుతుందని రాహుల్ గాంధీని అనుచిత వాక్యాలు చేస్తూ, అవమానిస్తు,

దేశద్రోహిగా ముద్ర వేస్తున్నారని వారు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకుల మనోభావాలకు భంగం కలుగుతున్నందున అలాగే రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11,00,000/- ల బహుమతి ప్రకటిస్తూ ఉగ్రవాదుల వ్యవహరిస్తున్న బిజెపి నాయకుల, నరరూప నక్షసుల అన్నట్లు వ్యవరిస్తున్నారన్నారు. బిజెపి కేంద్ర మంత్రి రణ్వీర్ బిట్టు మరియు బిజెపి యంఎల్.ఏ తన్విందర్ సింగ్, శివసేనా ఏక్ నాథ్ సిండే వర్గం, యం.ఎల్.ఏ. సంజయ్ గైక్వాడ్ ఉత్తర్ ప్రదేశ్ యంఎల్ఏ లు వీరిపై చట్టపరంగా కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. హుజూరాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి, యేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, యండి అఫ్సర్, మిడిదోడ్డి రాజు, కొలిపాక శంకర్, సాయిల్ల రాజు, చల్లూరి రాహుల్, గంట కిరణ్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, సమ్మెట సంపత్, సదానందం, ఈరెల్లి సమ్మయ్య, సునిత, సొల్లు సునిత పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

### చిట్యాల సుహాసిని రెడ్డి -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



జమ్మికుంట సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. గురువారం రోజు ఆమె హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించి బిజెపి సభ్యత్వ నమోదును పరిశీలించారు. జమ్మికుంట పట్టణంలో బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున యువకులను, మహిళలను, కార్మిక, కర్షక వర్గాలను బిజెపిలో చేరే విధంగా ప్రయత్నించాలని సూచించారు. ప్రతి బూత్ లో 200 పైన సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా బూతు స్థాయి కార్యకర్తలు అందరూ ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. అనతి కాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిగిలిపోతుందని సుహాసిని రెడ్డి చురకంటించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపికి అండగా నిలిచారని,దానికి నిదర్శనం బీజేపీ కి వచ్చిన 8 పార్లమెంటు స్థానాలు, 77 లక్షల పైచిలుకు ఓట్లు అన్ని ఆమె ఉద్ఘటించారు. తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బిజెపిదే అని సుహాసిని రెడ్డి జోష్యం చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచం లో విశ్వగురువు చేయడం కోసం మోడీ చేస్తున్న కృషి కి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని సుహాసిని రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, బిజెపి సీనియర్ నాయకుడు సలేంద్ర శివన్న, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, ఇటికాల స్వరూప, ఠాగూర్ రాకేష్ ,మోడెం రాజు, పోడేటి అనిల్, రావుల మైపాల్, దారా కృష్ణ, ఉప్పుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రైల్వే ఉద్యోగి దారుణ హత్య..!



పెద్దపెల్లి జిల్లా: సెప్టెంబర్. 19 (వాయిస్ టుడే) గోదావరిఖని: మాజీ రైల్వే ఉద్యోగి హత్యకు గురైన సంఘటన పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి, కొలనూరు గ్రామాల మధ్య గల రహదారిపై చోటుచేసుకుంది. గురువారం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కలవీన రాజేశం ను తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు సమాచారం. గ్రామస్తుల సమాచారం మేరకు పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్, ఎస్ఐ లక్ష్మణరావు లు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కొడుకు సాయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ. రెండు గ్రామాల మధ్య గల రహదారిపై హత్య జరగడం సంచలనంగా మారింది. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నాయిని చెరువులో చెత్త తొలగింపు పనులు

### మున్సిపల్ కమిషనర్ అయాజ్

జమ్మికుంట సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో మరియు ఇటీవల జరిగిన గణపతి నిమజ్జన ప్రాంతంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు, పువ్వుల దండలు, కొబ్బరి చిప్పలు మరియు ఇతర చెత్తను తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మాల మూత్ర విసర్జన చేసినట్లయితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెత్తాచెదారం తొలగించే కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.





## గ్రామ అభివృద్ధికి ప్రభుత్వపరంగా కృషి చేస్తా..

### రాత్రి వరకు గ్రామంలో పర్యటన

### గ్రామ సమస్యలు పరిష్కరించండి సారు....అన్ని కుల సంఘ నాయకుల వినతి

### సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా నా వంతు కృషి చేస్తా: వొడితల ప్రణవ్

హుజూరాబాద్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామము లోని అన్ని కుల సంఘ నాయకులు తమ గ్రామ సమస్యలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ దృష్టికి తీసుకొని వచ్చిన గ్రామస్తులు. గురువారం రోజు పోతిరెడ్డిపేట గ్రామస్తుల విన్నపం మేరకు గ్రామంలో పర్యటించిన ప్రణవ్. గ్రామ , సమస్యలు పరిష్కారానికి నా వంతు గా కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి వచ్చిన ప్రణవ్ అక్కడి గ్రామస్తులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.గ్రామములోని వివిధ కులసంఘాలకు చెందిన నాయకులు ప్రణవ్ ను కలిశారు.గ్రామంలోని సమస్యలను ప్రణవ్ కు వివరిస్తూ ప్రతీచోటుకి ఆయన్ని తీసుకెళ్ళారు.

గ్రామం నుండి కనపర్తి వరకు తారు రోడ్డు నిర్మించాలని,ప్రమాదకరంగా ఉన్న బావికి ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు.గ్రామములో అతి పురాతనమైన శివాలయం పుననిర్మాణం చేస్తున్న సందర్భంగా ఆలయానికి నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా వారు కోరారు,కోరిన వెంటనే తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. గ్రామ శివారులోని వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు, రోజు తాటి వనం వెళ్లి వచ్చే గౌడ కులస్తులకు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని అలాగే గ్రామం లోని పలు కాలనీలో రోడ్డు సరిగా లేవని వానాకాలం సమయంలో ఇబ్బందులు పడుతున్నామని కాలనీకు సీసీ రోడ్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం గ్రామములో టీడీపీ సీనియర్ నాయకుడు పుల్లాచారి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.వోడితల ప్రణవ్ వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాణిజ్య సముదాయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ది నాగార్జున రైతు సేవ సంఘం లిమిటిటెడ్ మోత్కూరు వాణిజ్య సముదాయనన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే ముందుల సామేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి మోత్కురు పి ఎస్ సి ఎస్, చైర్మన్ ,డైరెక్టర్లు ,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున్న స్వాగతం పలికారు.



## సుంచు సోమక్క చిత్ర పటానికి నివాళలర్పించిన కోటూరి మానవతారాయ్

తొర్రూర్ సెప్టెంబర్ 19 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం లోని హరిపిరాల గ్రామము లో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తల్లి క్రీ.శే,సుంచు సోమక్క పెద్ద కర్మ కు గురువారం ఉదయం హాజరై వారి చిత్ర పటాని కి పూలు జల్లి నివాళలర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జెఏసి చైర్మన్ కోటూరి.మానవతారాయ్.కార్యక్రమము లో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జెఏసి రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్,ఉపాధ్యక్షుడు దుర్గం వినోద్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ హేమంత్ చౌదరి,కాకతీయ యూనివర్సిటీ-నాయకులు,మొగిలి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ ఐదు వేలకు పెంచాలి

### భారతీయ మజ్దూర్ సంఘ్



కరీంనగర్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే)భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్ ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన అన్ని పిఎఫ్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం లో భాగంగా గురువారం కరీంనగర్లోని స్థానిక పిఎఫ్ కార్యలయం ముందు బిఎంఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ధర్నా కార్యక్రమం చేపట్టింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మోత్కూరి సుదీర్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఇంతకుముందు కనీస పెన్షన్ 100రూ లోపు మాత్రమే వచ్చేదని, బిఎంఎస్ పోరాటం తోనే 1000 రూ..లకు పెంచడం జరిగిందన్నారు. ,ప్రస్తుత పరిస్థితుల్లో ఈపీఎఫ్ పెన్షన్ దారులు దిక్కుతోచని విధంగా ఉన్నందున బిఎంఎస్ ఆధ్వర్యంలో పిఎఫ్ కార్యాలయాల ముందు ధర్నా చేసి పిఎఫ్ కమిషన్ ద్వారా ప్రధానమంత్రి దృష్టికి డిమాండ్లను తెలియజేయడం జరుగుతుందన్నారు. -సుప్రీం కోర్టు ద్వారా ఆదేశాల ప్రకారం అధిక పెన్షన్ వెంటనే చెల్లించాలనీ, కనీస పెన్షన్ 1000 నుండి 5000 కి పెంచాలనీ, ఈపీఎఫ్ పెన్షన్ కు డి ఎ అమలు చేయాలనీ, -ఈపీఎఫ్ 95 పెన్షనర్ల కు ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమంలో బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పసుల శ్రవణ్,తొర్తి శ్రీనివాస్,రేణికుంట శంకర్,నక్క అరుణ్,కమల,సంధ్య,జ్యోతి,రేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి అభ్యర్థి అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర రెడ్డి జె.ఏ.సి

కరీంనగర్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే)అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి.నరేందర్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త అని విద్యారంగానికి మార్గదర్శకులని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జె.ఏ.సి ప్రతినిధులు ఎ. రాంరెడ్డి, పి.రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, చుక్కారెడ్డి తదితరులు వారిని కలిసి మద్దతు తెలిపిన సందర్భముగా మాట్లాడారు. నేడు తెలంగాణలోని విద్యారంగం దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని మరియు విద్యార్థులకు తక్కువ ఫీజులో నాణ్యతమైన విద్యనందిస్తూ అగ్రగామిగా కొనసాగుతుండడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఒక గొప్ప విద్యావేత్త, సౌమ్యశీలైన వారిని రాబోయే పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలలో అత్యధిక మెజార్టితో గెలిపించి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎం ఎల్ సి అభ్యర్థి డా౹౹ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేత్తగా పూర్తి అవగాహన కలవాడినని మరియు పట్టభద్రుల సమస్యలు తెలిసినవాడి తనని ఎం.ఎల్.సి గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు అన్ని విషయాల్లో ముఖ్యంగా ప్రభుత్వ నియమకాల్లో ప్రాధాన్యం కలిపించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ ముఖాముఖిలో భాగంగా ప్రతినిధులందరూ వారిని అభినందించి ఘన విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు కరీంనగర్ రెడ్డి జె.ఎ.సి. సభ్యులు పాల్గోన్నారు.





## బోయినిపల్లి మండల బిఆర్ఎస్ ఎస్,సి సెల్ అధ్యక్షుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 19: బోయినిపల్లి మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల ఎస్,సి సెల్ అధ్యక్షులు జెరిపోతుల నాగరాజు తల్లి రాజవ్వ అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ,మండల బిఆర్ఎస్ నాయకులు, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస రెడ్డి, రాములు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి,భీమానాతుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, బోయిని రాజు, బొజ్జ ప్రభాకర్,సుధాకర్,శేఖర్, లచ్చయ్య, శ్రీ రాములు, మధు, తదితరులు ఉన్నారు.

## కత్తులతో బెదిరించి దొంగతనం

**ఐదున్నర తులాల బంగారం.. 30 తులాల వెండి**

**50 వేల రూపాయల నగదు.. పరారీలో దుండగులు**

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఐపీఎస్ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్.**

వాయిస్ టుడేన్యూస్ మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలం వెల్లటూరు కాలనీలో నిన్న రాత్రి తెల్లవారుజామున మూడు నాలుగు గంటలప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం వెల్లటూరు కాలనీకి చెందిన తమ్మిశెట్టి వెంకయ్య తండ్రి చింతయ్య వయసు 42 సంవత్సరములు కులం వడ్డెర కొన్ని సంవత్సరాలుగాఇటుక వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తెల్లవారుజామున మూడు నాలుగు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు చేతులకు బ్లౌజులు ధరించి ఐదుగురు దుండగులు ఇంట్లో చొరబడి కత్తులతో బెదిరించి ఇంట్లో ఉన్న ఐదున్నర తులాల బంగారం 30 తులాల వెండి ఆభరణాలు 50వేల నగదు కొల్లగొట్టి పరారైనారు. వీటి విలువ సుమారు2.10.000.రెండు లక్షల పదివేలు విలువ ఉంటుందని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు .




## క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

### మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్

చేగుంట : చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మండల నోడల్ ఆఫీసర్ నీరజ, అయిత పరంజ్యోతి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ క్రీడలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, విద్యార్థుల క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత కలుగుతుందని, క్రీడల వలన అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. మండల స్థాయి క్రీడలకు బహుమతులు అందజేసిన అయిత పరంజ్యోతి గారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,పి డీలు శారద, శంకర్, మంజులత,వెంకటేష్, పీఈటీలు శంకర్, నరేష్, వనిత, గిరిజ, ఆదర్శ పాఠశాల , క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లు చంద్రకళ, సుమతి ఉపాధ్యాయులు రావుల వెంకటేష్,మనోహర్ రావు, విఠల్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## శాంత్రిభద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు

**రూరల్ నూతన డీఎస్పీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**ఎమ్మెల్యే సునీతతో డీఎస్పీ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వక భేటి**

అనంత పురం సెప్టెంబర్19 వాయిస్ టుడే ా రాప్తాడు నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని రూరల్ నూతన డీఎస్పీ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పరిటాల సునీతతో ఆమె క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురం రూరల్ తో పాటు రాప్తాడు, అత్మకూరు ప్రాంతాల్లో సమస్యల గురించి చర్చించారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు.. టీడీపీ నేతల్ని ఇబ్బందులు పెట్టిన తీరు గురించి ప్రస్తావించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని.. పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి ఎలాంటి ఒ?త్తిళ్లు ఉండవన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందేలా చూడాలని పరిటాల సునీత డీఎస్పీకి సూచించారు.

# చింతలపాలెం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు

### జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం పాఠశాలలో ఘనంగా ప్రారంభించడం జరిగింది



వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం ప్రతినిధి.: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో క్రీడల ప్రారంభోత్సవ. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.సైదా నాయక్ ,చింతలపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ మరియు మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు జగ్గు నాయక్, నారాయణరావు, ఉస్మాన్ షేక్, క్రాంతి కుమార్,శ్రీనివాస్ రెడ్డి,లలిత ,వీరభద్రం, శ్రీనివాసాచారి, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

దీనిలో భాగంగా ఈరోజు బాలికల అండర్ 14, 17 విభాగంలో కబడ్డీ ఖో ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించడం జరిగింది. మండలంలోని సుమారుగా 12 పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. రేపు బాలుర అండర్ 14, 17 విభాగంలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని,క్రీడలకు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్య ఇస్తుందని పాఠశాలలో ఆటలకు ప్రత్యేక పీరియడ్ లు కేటాయించడం జరిగిందని , ఎస్ జిఎఫ్ క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన వారిని సెలెక్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు.

**అండర్ 14 కబడ్డీ**

జడ్పిహెచ్ఎస్ దొండపాడు ప్రథమ స్థానం.
ఎంపీయుపిఎస్ కృష్ణాపురం ద్వితీయ స్థానం.

**అండర్ 17 కబడ్డీ**

మొదటి స్థానం జడ్పిహెచ్ఎస్ దొండపాడు.
ద్వితీయ స్థానం సెయింట్ ఆన్స్ దొండపాడు.

**అండర్ 14 ఖో ఖో**

సీత మెమోరియల్ హై స్కూల్ మొదటి స్థానం.
కేజీబీవీ చింతలపాలెం ద్వితీయ స్థానం.

**అండర్ 17 ఖో ఖో**

డిఏవి స్కూల్ మొదటి స్థానం.
కేజీబీవీ చింతలపాలెం ద్వితీయ స్థానం.

**వాలీబాల్ అండర్ 17**

జడ్.పి.హెచ్.ఎస్ దొండపాడు మొదటి స్థానం.
కేజీబీవీ చింతలపాలెం ద్వితీయ స్థానం. నిలిచారు.



## ఆలేరు నియోజకవర్గంలో పలువురి అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి లో మాజీ ఎంపీపీ వేముల రవీందర్ సతీమణి వేముల శోభారాణి గుండెపోటు తో మృతిచెందగా అంత్యక్రియల్లో పాల్గొని నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్లెం జహంగీర్ మాతృమూర్తి కళ్లెం రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె మృత దేహానికి నివాళులర్పించారు.ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేగళ్ల లింగం అనారోగ్యంతో మృతి చెందగా అతని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ఎస్సి వసతి గృహంలో విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ సహాయం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట ఎస్సి వసతి గృహంలో విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుపట్లు,పరుపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఐదేళ్లలో టూరిజం అభివృద్ధి..

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**టూరిజం హబ్‌గా ఆంధ్రప్రదేశ్..**

**సెప్టెంబర్ 27వ తేదీన వరల్డ్ టూరిజం డే..**

**విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కార్యక్రమాలు**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో అన్ని చోట్ల టురిజం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్ల అంశంపై గురువారం రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంత్రి కందుల దుర్గేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1980వ సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా పర్యాటక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 27వ తేదీన విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించామని పేర్కొన్నారు. 38 విభాగాల్లో టూరిజంకు సంబంధించిన హొటళ్లు, స్పాట్లలో అవార్డులను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతిలో మెగా టూరిజం హబ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

**రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ఏర్పాటు..**

రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాజెక్టు 100 కోట్లకు మించకుండా 250 కోట్లతో శాసి (స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ ) స్కీం ద్వారా నిధులు కేటాయించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. కేంద్ర అందించే సాయానికి అదనంగా సీఎం, డిప్యూటీ సీఎంల కృషితో మరిన్ని నిధులు కేటాయించేలా ప్రయత్నం చేసి మొత్తం 400 కోట్లతో రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మొదటగా నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఎకో టూరిజం, అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా టైగర్ రిజర్వ్ ఉండటం, వాటర్ ఫాల్స్ ఇలా అన్నింటిని కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. రెండోది అఖండ గోదావరి పేరుతో కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలుపుకొని మరో ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మూడోది బాపట్ల జిల్లాలోని అద్భుతమైన బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేస్తామని, సూర్యలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగవది నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరం ప్రాంతాన్ని కూడా ఐకానిక్ సెంటర్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సంబంధింత సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించి ఆమోదం తీసుకున్న తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అధ్యాత్మిక కేంద్రాల్లో కొన్ని రోజులపాటు యాత్రికులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఉదాహరణకు శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకున్న యాత్రికులు ఒక రోజు సత్రంలో ఉండి తిరిగి వచ్చేస్తున్నారన్నారు. ఒక పూటకే పరిమితమైన టెంపుల్ టూరిజాన్ని రెండు మూడు రోజులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాసీ స్కీం ద్వారా ఒక ప్రాంతానికి యాత్రికులు వెళితే కేవలం దైవ దర్శనమే కాకుండా ఎకో టూరిజం, టైగర్ రిజర్వ్, వాటర్ ఫాల్స్ సైతం సందర్శించే విధంగా సంబంధిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పుణ్యక్షేత్రాల్లో సత్రాలున్నప్పటికీ అవి రెండు మూడు రోజుల పాటు నివాసయోగ్యంగా ఉండేందుకు అనుకూలంగా లేని కారణంగా రిసార్ట్స్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**అడ్వెంచర్ కేంద్రంగా అరకు, లంబసింగి..**

రాష్ట్రంలో ప్రకృతి సౌందర్య ప్రాంతాలను చూపించి పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నామన్నారు. ఓబెరాయ్, మేఫైర్ తదితర సంస్థలను ఆకర్షిస్తున్నామన్నారు. ఇప్పటికే తిరుపతి, గండికోట, పిచ్చుకలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. కేంద్ర స్వదేశీ దర్శన్ పథకం ద్వారా అరకు, లంబసింగిని అడ్వంచర్ కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. బొర్రా గుహల్లో మంచి సౌండ్, లైటింగ్ ఏర్పాటు చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని మంత్రి వివరించారు. బ్లూఫాగ్ బీచ్ గా రుషికొండ బీచ్ ను అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. నీరున్న పర్యాటక ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్ ను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నామన్నారు. ప్రసాద్ స్కీం క్రింద (పిలిగ్రమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరుచ్యువల్ హెరిటేజ్ అగ్మెంటేషన్ డ్రైవ్) అన్నవరం పుణ్యక్షేత్రాన్నిరూ. 25.32 కోట్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్నదానం కోసం డైనింగ్ హాల్, టాయిలెట్ల ఏర్పాటు, దుస్తులు మార్చుకునే గదులు, ఈ-వెహికల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 3న టెండర్లు పిలవడం జరిగిందన్నారు. తద్వారా అధ్యాత్మిక పర్యాటకానికి బాటలు వేసి అత్యధిక పర్యాటకులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ను ప్రకటించామన్నారు. ఆసక్తిగల వారి నుండి ప్రతిపాదనలు స్వీకరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా ఏసీ బస్సుల ద్వారా టెంపుల్ ప్యాకేజీ ప్రకటిస్తామన్నారు. టెంపుల్ సర్క్యూట్ లో భాగంగా కాకినాడలోని ప్రధానమైన క్షేత్రాలైన కోరుకొండ, అన్నవరం, అంతర్వేది, వాడపల్లితో పాటు శక్తిపీఠాలు, సామర్లకోట, ద్రాక్షారామం లాంటి పంచారామాలను కలుపుతూ ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలి: ఎమ్మెల్యే నాయిని

## సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టాలి



వాయిస్ టుడే, హనుమకొండ హనుమకొండ రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక సైన్స్ వనరుల కల్పనతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సైన్స్ సెంటర్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు జూపార్కు సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రీజినల్ సైన్స్ సెంటర్ లోని ఎస్సీ, ఎస్టీ సెల్ భవనంతో పాటు ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత ల్యాబ్ లు, ప్రస్తుతం ఉన్న వనరులు, ఇంకా సైన్స్ సెంటర్ కు కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతు పనుల కోసం 4కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే, కలెక్టర్ కు రీజినల్ సైన్స్ సెంటర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సైన్స్ సెంటర్ లో భవనాల మరమ్మతు తోపాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి హద్దులను పెట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో ఆధునిక వనరులను సమకూర్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ప్రాజెక్టు ఆఫీసర్లు డాక్టర్ రామకృష్ణ, సాంబశివరెడ్డి, రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, కుడా ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెరువులకు వెంటనే సాగునీరు అందించాలి

### రైతులు ఆందోళన చేస్తున్నారు.. డ్యాముల్లో నీరు పుష్కలంగా ఉంది

### సాగినీటి సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



అనంత పురం సెప్టెంబర్ 19 వాయిస్ టుడే : సింగనమల నియోజవర్గంలోని చెరువులకు ఎం పి ఆర్ డ్యాం హెచ్ ఎల్ సి ద్వారా నీరు అందించి చెరువులు నింపాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మంత్రులను, అధికారులను కోరారు. అనంతపురం కలెక్టరేట్ లో సాగునీటి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్, సవిత, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టరు వినోద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాములో మీరు పుష్కలంగా ఉందని, అలాగే ఏం పి ఆర్ డ్యాం లో నీరు ఉందని తద్వారా సింగనమల నియోజవర్గంలోని చెరువులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సింగనమల నియోజవర్గంలోని రైతులు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో చెరువుల్లో నీరు లేకపోవడంతో హెచ్ఎల్సి ద్వారా నీరు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటామని ఆందోళన చేపట్టడం జరిగింది అన్నారు. కొంతమంది రైతులు చెరువులకు నీరు ఇవ్వకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని ఆందోళన చేయడం జరిగింది అన్నారు. సింగనమల నియోజవర్గంలో రైతులు విరివిగా పంటలు సాగు చేశారని వెంటనే చెరువులకు వెంటనేనీరు అందిస్తే పంటలకు నీరు చేరుతుందని దీంతో పంటలు దిగుబడి వస్తాయని లేకపోతే పంటలు ఎండిపోతాయని కాబట్టి మంత్రులు, అధికారులు చొరవ తీసుకొని సింగనమల నియోజవర్గంలోని చెరువులకు నీ రు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## దొంగ నోట్ల ముఠా సభ్యులు ఐదుగురు అరెస్ట్

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలలో దొంగ నోట్లు (చిల్డ్రన్స్ కరెన్సీ) మార్పిడికి పాల్పడుతున్న 5 గురు ఘరానా మోసగాళ్ళను అరెస్టు చేసినట్లు జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి యు రవిచంద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దొంగ నోట్ల ముఠా పట్ల అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా లోన్ యాప్ లో జోలికి వెళ్ళవద్దని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసువారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.జంగారెడ్డిగూడెం మరియు చుట్టూ పక్కల ప్రజలకు అసలు కరెన్సీ నోట్లు కు బదులుగా మూడు రెట్లు ఎక్కువ దొంగ నోట్లు ఇస్తామని ఆశ చూపి, మోసాలకు పాల్పడుతున్న ముఠాను జంగారెడ్డిగూడెం సిఐ వి కృష్ణబాబు ఆధ్వర్యంలో ఎస్సై షేక్ జబీర్ సిబ్బందితో కలిసి జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్ సమీపం లో అదుపులోనికి తీసుకుని వారి వద్ద 40 వేలు అసలు కరెన్సీ (500) రూపాయలు, రెండున్నర లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఘరానా మోసగాళ్లు జంగారెడ్డిగూడెం ఉప్పల మెట్టకు చెందిన సుధీర్, టీ నర్సాపురం మండలం అప్పలరాజు గూడెం చెందిన నాగరాజు, జంగారెడ్డిగూడెం మండలం పేరంపేటకు చెందిన చంద్రశేఖర్, వేగవరం కు చెందిన బాలు లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలు అరెస్ట్ చేసినందుకు సిబ్బంది శ్రీనివాస రెడ్డి,చవల సత్యనారాయణ, ఉప్పులూరి రవి కుమార్ లను జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# బుక్కపట్నం ,మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలతో నింపుతాం

## బెట్ట ప్రాంతాల్ని తట్టుకునే వంగడాలను సృష్టించండి

## వ్యవసాయ శాస్త్రవేత్తలకు


## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వినతి




అనంత పురం సెప్టెంబర్ 19 వాయిస్ టుడే : పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నం, మారాల రిజర్వాయర్ కు కృష్ణా జలాలతో నింపి రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు.బుక్క పట్నం లోనీ రైతు సేవా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయ అధికారి సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా 10 కేజీల విత్తన కిట్ లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వర్షాభావం ప్రాంతమైన సత్యసాయి జిల్లాకు బెట్టను తట్టుకునే వంగడాలను తీసుకొచ్చేలా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులు ప్రతి ఏటా నష్టపోకుండా శాస్త్రవేత్తలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేశించాలని కోరారు. బుక్క పట్నం మండలం కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో సుమారు 680 క్వింటాళ్ల ఉలవలు 80 శాతం రాయితీ తో మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ విత్తనాలు 8371ఎకరాల్లో సుమారు 6 వేల మంది రైతులకు వీటిని అందించనున్నట్లు తెలిపారు. ఒకొక్క రైతుకు ఎకరాకు 10 కేజీల వరకు ఉలవలు మంజూరు చేస్తామని అన్నారు. చిన్న , సన్న కారు రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను అందిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతేకాకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన రైతులకు 90% రాయితీతో బిందు సేద్యం పరికరాలు అందించే విధంగా గతంలో టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. రైతుల బ్యాంకు రుణాలకు ప్రభుత్వమే వడ్డీ ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. టీడీపీ రైతుల సంక్షేమ ప్రభుత్వం అని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల మ్యానిపెస్టో ప్రకారం అతి త్వరలో రైతలకు ఏడాదికి రూ.20 వేలు పంట పెట్టుబడి సాయం అందజేయనున్నట్లు తెలిపారు. పంట సాగు చెసిన ప్రతి రైతు ఈ కెవైసి చేసుకోవాలని కోరారు. పంట నష్టపోతే పంటల బీమా లేదా ఇన్స్యూరెన్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి రైతు వేరుశనగ ప్రత్యామ్నాయంగా ఉలవలు, పెసలు,అలసంద వంటి విత్తనాలు సాగుచేయాలని కోరారు.వ్యవసాయ సంయుక్త సంచాలకులు సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో లక్ష ఎకరాలకు కాను 53 శాతం మంది మాత్రమే పంట సాగుచేసినట్లు తెలిపారు. ఆగస్టు మాసం దాటిన తర్వాత వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం 80 శాతం రాయితీ తో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ స్వయం ప్రభ ,ఎంపిడిఓ శ్రీనివాసులు ,సర్పంచ్ ,టీడీపీ, జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ టిడిపి నాయకులు రామకోటి ఆదినారాయణ మండల కన్వీనర్ మల్లీ రెడ్డి సయ్యద్ బాషా వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ లో స్వచ్ఛతాహీ సేవా

నెల్లూరు, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక స్టోన్ హౌస్ పేట లోని ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో విద్యార్థుల చే పాఠశాల ఆవరణ లోని పిచ్చి మొక్కలను తొలగించడం, పెంచుతున్న మొక్కలకు పాదులు కట్టించి నీరు పోయడం లాంటి కార్య క్రమాలను నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ బాబు, ఎన్.సి.సి.ఆఫీసర్ బాల బ్రహ్మచారి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని అవి శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని,మొక్కలను ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్నప్పుడు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.



## హాస్యనటుడు పద్మశ్రీ రేలంగి విగ్రహావిష్కరణ

### సమయస్ఫూర్తితో హాస్యం పండించడంలో దిట్ట రేలంగి

### రాష్ట్రమంత్రి కందుల, ఎంపీ పురందేశ్వరి

### గోదావరి గట్టుపై రేలంగి విగ్రహం ఆవిష్కరణ

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) సమయ స్ఫూర్తితో హాస్యం పండించడంలో పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య దిట్ట అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అటువంటి గొప్ప నటుడి విగ్రహావిష్కరణలో పాల్గొనే అదృష్టం తమకు కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. గురువారం స్థానిక గోదావరి గట్టుపై గౌతమి నందనవనం దగ్గర రాజమండ్రి గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన హాస్యనట చక్రవర్తి రేలంగి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రేలంగి కి ముందు తర్వాత ఎందరో నటులు వచ్చినప్పటికీ రేలంగికి గల ఉచ్చారణ, హావభావాలు మరెవరికీ రాలేదని ఆయన అన్నారు. మాయాబజార్ సినిమాలో నటనలో సమయ స్ఫూర్తి కొట్టొచ్చినట్లు కన్పిస్తుందన్నారు. జంపలికడిపంబ అనే డైలాగ్ రేలంగి నుంచే వచ్చిందని ఆయన అన్నారు. పద్మశ్రీ పురస్కారం పొందిన తోలి హాస్య నటుడు రేలంగి అని కొనియాడారు. తాడేపల్లి గూడెంలో రేలంగి చిత్రమందిర్ నిర్మించి తన ఉన్నతికి దోహదం చేసిన కెవి రెడ్డి, సి పుల్లయ్య లాంటి వాళ్ళను ఆహ్వానించి ప్రారంభింప జేయడం ద్వారా కృతజ్ఞత చాటుకున్నారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్, ఏ ఎన్ ఆర్, ఎస్వీఆర్, రేలంగి, సూర్యకాంతం వంటి నటీ నటులను కులాలకు అతీతంగా అందరివాళ్లుగా చూడాలన్నారు.

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రేలంగి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఈరోజు మరువలేని రోజుగా పేర్కొన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ కి , రేలంగి కి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఎన్టీఆర్ ని రేలంగి బావ అనిఆప్యాయంగా పిలిచేవారని, ఆయన హాస్య చతురత అద్వితీయమని గుర్తుచేసుకున్నారు. తన సోదరుడు హరికృష్ణకు రేలంగి అంటే ఎంతో ఇష్టమన్నారు. తనకు కూతురు లేకపోయినా ఒక అమ్మాయిని పెంచుకుని హరికృష్ణకు ఇచ్చి పెళ్లి చేస్తానని ఎన్టీఆర్ తో రేలంగి తరచూ హాస్యమాడేవారని గుర్తుచేసుకున్నారు. మిస్సమ్మ సినిమాలో ఎన్టీఆర్ , రేలంగి నటనకు సంబంధిచిన డైలాగులను ఎంపీ పురందేశ్వరి ఈసందర్భంగా ప్రస్తావించారు. నటనలో సమయస్ఫూర్తి, ఉచ్చారణ, హావభావాలు చూపిస్తూ, పాత్రల్లో జీవించిన రేలంగి పద్మశ్రీ అందుకున్న తొలి హాస్యనటుడు కావడం గొప్ప విషయమన్నారు. అటువంటి గొప్ప నటుడి విగ్రహావిష్కరణలో పాల్గొనే భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు.

## సెప్టెంబర్ 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 19: సెప్టెంబర్ 28 న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతొ జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలొ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి. రామచంద్ర రెడ్డి, అనుబ్రోలు రాం ప్రసాదరావు, భాగం మాధవరావు, ఆర్. విజయ్ కుమార్, మెండు రాజమల్లు పి.నాగేశ్వరరావు, చిరంజీవి రావు, అంబటి రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.






## "జమిలి" కాదు మోదీ మహిళా కోట లెక్క తేల్చు!

### ఐద్వా మహాసభ డిమాండ్

భద్రాచలం, సెప్టెంబర్ 19 ( వాయిస్ టుడే): జమిలి ఎన్నికల పేరుతో మరో కొత్త నాటకానికి మోడీ తెరలేపారని, ముందు చట్టసభలలో మహిళల 33 రిజర్వేషన్ కోట లెక్క తేల్చాలి అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాద్రి జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. గురువారం భద్రాచలం లో జరిగిన ఐద్వా జిల్లా మూడవ మహాసభ లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మోదీ మూడోసారి అధికారం చేపట్టాక భారత రాజ్యాంగం అత్యంత ప్రమాదంలో పడిందని విమర్శించారు. ఆకాశానికి అంటుతున్న నిత్యవసర ధరల ప్రభావంతో మహిళలకు శిశువులకు పోషక ఆహారం అందకుండా పోతుందని ఆ ప్రభావం గడిచిన పదేళ్లలో ఎంతోమంది మహిళలు శిశువులు పౌష్టికాహార లోపంతోనే మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టలేని చేతకాని మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానని ప్రగల్బాలు పలకటం హాస్య స్పందనని ఆమె అన్నారు. ఉద్యమాల గడ్డయిన భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా మూడో మహాసభలో భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించుకొని రానున్న రోజులలో మహిళలు స్వేచ్ఛగా చైతన్యవంతంగా నిలిచేందుకు కావలసిన పోరాటాలను రూపొందించుకుంటామవారు స్పష్టం చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా విద్య ఉపాధి అవకాశాలతో పాటు సమాన పనికి సమాన వేతనం కోసం పలు తీర్మానాలను ఈ మహాసభలోచెర్చ చెయ్యనున్నదని ఈ మహాసభ భవిష్యత్తు మహిళ ఉద్యమానికి దిక్సూచిని చూపిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కొండపల్లి దుర్గాదేవి నగర్ పాయం కృష్ణకుమారి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ మహాసభకు డి సీతాలక్ష్మి, ఎస్ లక్ష్మి, పి అమల అధ్యక్షత వహించారు. మహాసభకు ముందు పట్టణం లో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యదర్శి నివేదిక ను మందలపు జ్యోతి ప్రవేశపెట్టారు. నాదెండ్ల లీలావతి, జై బునిషా కుమారి, కృష్ణకుమారి , సున్నం గంగ, ఉస్తేల జ్యోతి, మచ్చా రమాదేవి, ఏజే గౌతమి, వై పూర్ణిమ, బెల్లంకొండ కుసుమ, ఎం సుబ్బలక్ష్మి, జీవనజ్యోతి , సిఐటియు శ్రామిక మహిళ నాయకులు జిలకర పద్మ పాల్గొన్నారు.




## వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల సాయం

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రూ.10.25 కోట్ల చెక్కు అందజేత

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో అందజేసిన సింగరేణి సీఎండీ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 19) తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల ను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు. వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం(కో ఆర్డినేషన్ ఎస్.డి ఎం.సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చ అధ్వర్యంలో రక్తదానం

### మోడీ వ్యక్తి కాదు.. మహాశక్తి: అరూరి రమేష్



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్రధాని మోడీ ఒక వ్యక్తి కాదు మహా శక్తి అని.. ఆ శక్తి ముందు ప్రపంచ దేశాలు గడగడలాడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ పక్షం ( సేవ పక్వాడ) కార్యక్రమంలో భాగంగా గురువారం బిజెపి జిల్లా యువ మోర్చ అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు హనుమకొండ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన వలన ప్రపంచం నేడు భారత్ వైపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పేసరు విజయ్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, గురిజాల శ్రీరాం రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్ రావు, రత్నా లక్ష్మీ, చల్లా జైపాల్ రెడ్డి, కడవేరు శ్రీనివాస్, కురిమిండ్ల సది, కళ్యాణ్, అరణ్య రెడ్డి, శ్రీరాం రెడ్డి, శ్రీనివాస్ రావు, శివ కళ్యాణ్, తిరుపతి రెడ్డి, యువ మోర్చ నాయకులు హరీష్, శివ, రాము గౌడ్, సుమంత్, రాహుల్, అభిషేక్, అనిల్, అజయ్, ఉష రాణి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేశ్ ఉత్సవాలు

### సహకరించిన మున్సిపాలిటీ సిబ్బంది మరియు ఎలక్ట్రిషన్ అధికారులకు సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ సెప్టెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బంది ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సత్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ, రెవిన్యూ, పోలీస్,విద్యుత్ సిబ్బందితోపాటు.. మీడియా సభ్యులను సైతం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మఖ్తల్ పట్టణం ప్రశాంతతకు మారుపేరని, గణేశ్ ఉత్సవాలు ఎలాంటి చిన్న ఇబ్బంది లేకుండా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను సర్పంచ్ అయ్యాక 2001లో ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు తీసుకెళ్ళే సాంప్రదాయం ప్రారంభించానని, అదే విధంగా గణేశ్ ఉత్సవాల్లో సహకరించిన సిబ్బందికి సైతం సన్మానించే కార్యక్రమం ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించాలని సూచించారు. ఈసారి గణేశ్ నిమజ్జనం ఆలస్యంగా జరిగినా ఎంతో ఓర్పుతో సహకరించిన పోలీస్, మున్సిపల్, విద్యుత్, రెవిన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాకుండా పూర్తిగా మట్టి గణపతులను ప్రతిష్టించేలా కొత్త ఒరవడిని సృష్టించి...రాష్ట్రంలో నే మఖ్తల్ ను ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దామని, ఇందుకు ఆందరూ సహకరించాలని కోరారు. అనంత చతుర్దశి లోపు నిమజ్జనం పూర్తి చేసుకునేలా అన్ని పార్టీలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, నిర్ణయం తీసుకుందామని అన్నారు. గణేశ్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు అన్నదానం చేపట్టారని, మఖ్తల్ నియోజకవర్గం పరమత సహనానికి నిదర్శనమని అన్నారు. ముస్లింల ర్యాలీకి సైతం అందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, ఎంపీడీవో రమేష్, ఏఈ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పావని, %దీ%. మల్లికార్జున్, నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను, గణేశ్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్ , శంషాద్దీన్ , వాకిటి శ్యామ్ , బోయ రవికుమార్, కావలి తాయప్ప, మందుల నరేందర్, కట్టా వెంకటేష్, నగేశ్, వాకిటి హన్మంతు, సత్యారం రవి, కావలి రాజేందర్, గుడెబల్లూర్ నాగరాజ్ , రంజాన్ ,ఫయాజ్, అబ్దుల్ రహమాన్, నయుం, అసముద్దీన్, వాకిటి అంజనేయులు,,కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు చట్టాలను అవగాహన చేసుకోవాలి

### ఐద్వా ర్యాలీలో ఎస్సై విజయలక్ష్మి

భద్రాచలం, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి, సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా గురువారం నిర్వహించిన మహిళా ప్రదర్శన ను ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించటం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ మహిళలు తమ హక్కుల కోసం నినదించారు. ర్యాలీ అగ్రభాగాన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ, జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి ఉన్నారు. ఈ కార్యక్రమం లో నాదెండ్ల లీలావతి, జై బునిషా కుమారి, కృష్ణకుమారి , సున్నం గంగ, ఉస్తేల జ్యోతి, మచ్చా రమాదేవి, ఏజే గౌతమి, వై పూర్ణిమ, బెల్లంకొండ కుసుమ, ఎం సుబ్బలక్ష్మి, జీవనజ్యోతి , సిఐటియు శ్రామిక మహిళ నాయకులు జిలకర పద్మ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



భద్రాచలం, సెప్టెంబర్ 19 (వాయిస్ టు డే ) ఈనెల 28 న జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలనీ ప్రధమశ్రేణి న్యాయమూర్తి ఎం వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టు కోర్టు లో బార్, బెంచ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మేజిస్ట్రేట్ ఎం . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ లో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న కేసులను స్వల్ప కాలంలో తీసివేయుటకి న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు, కొట్టుకున్న తిట్టుకున్న కేసులు, చెక్కు కేసులు, భార్యాభర్తల గొడవలు, మెయింటెనెన్స్ కేసులు, బ్యాంకు కేసులు, బిఎస్ఎన్ఎల్ కేసులు, పోస్ట్ ఆఫీస్ కేసులు, శ్రీరామ్ చిట్స్ వారి కేసులు, పిటి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు వంటి కేసులను పరిష్కరించుకొని కాలాన్ని సమయాన్ని ఆదా చేసుకోవాలని మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు న్యాయవాదులకు సూచించారు. రోజులు తరబడి కోర్టుల చుట్టూ తిరిగే సమయం ఆదా అవుతుందని అన్నారు. కనుక ఈ లోక్ అదాలత్ ను వినియోగించుకుని డబ్బు ను, సమయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్ కి బార్ అసోసియేషన్ న్యాయవాదులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# భూముల ఆక్రమణలపై సర్వే చేయండి: కలెక్టర్

### నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించండి

### మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు కలెక్టర్ సమావేశం



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: గ్రేటర్ వరంగల్ పరిధిలో నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి నాలాలు, చెరువులు,ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశాన్ని తీసుకువెళ్లారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, రెవెన్యూ, మున్సిపల్, సాగునీటి పారుదల, కుడా, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల గురించిన వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నగరంలో నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికల రూపకల్పన చేయడానికి సర్వే నిర్వహించాలన్నారు. చెరువులు, కుంటలకు సంబంధించి ఎఫ్ టి ఎల్ పరిధిని సర్వే చేయించాలని, చెరువులు, కుంటల ఆక్రమణలు ఏమేరకు జరిగిందనే వివరాల నివేదికను అధికారులు అందజేయాలన్నారు. నాలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించవద్దని, ఆక్రమణలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్లు బావ్ సింగ్, కుడా పి.వో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలేపల్లి పంచాయితీ రికార్డుల ట్యాంపరింగ్ పై డి ఎల్ పిఓ విచారణ

### పాత పంచాయతీ కార్యదర్శి నుండి రికార్డులు స్వాధీనం



మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 19: జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి పంచాయతీ రికార్డుల టాంపరింగ్ కు సంబంధించి వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పంచాయతీ అధికారి పండరినాథ్ సమగ్ర విచారణ జరిపారు. ఎంపిఓ సరోజతో కలిసి బుధవారం ఉదయం పోలేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్న డి ఎల్ పి ఓ పండరినాథ్ వెంటనే రికార్డుల ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత పంచాయతీ కార్యదర్శి శివ ప్రకాష్ చారి నుండి అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. శివ ప్రకాష్ చారి పోలేపల్లి పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన 2024 వ సంవత్సరం బదిలీపై వెళ్ళేనాటి వరకు జరిగిన అన్ని రకాలైన వ్యవహారాలకు సంబంధించిన రికార్డులను డి ఎల్ పి ఓ ఆయన నుండి స్వాధీనం చేసుకుని ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తనకు కలిగిన సందేహాలను ఆయనను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలేపల్లి గ్రామపంచాయతీ రికార్డుల ట్యాంపరింగ్ ను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడమే కాక రికార్డుల అప్పగింతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శివ ప్రకాష్ చారి వ్యవహార శైలిపై, నిధుల దుర్వినియోగంపై రికార్డుల ట్యాంపరింగ్ కు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి అందుకు సంబంధించిన నిగ్గు తేల్చాలని అలాగే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ విజయెందిర బోయిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ట్యాంపరింగ్ కు సంబంధించి విచారణ జరిపి వెంటనే తనకు నివేదిక నివ్వాలని డి ఎల్ పి ఓను ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు విచారణ జరిపి పాత సెక్రటరీ నుండి రికార్డులను స్వాధీనం చేసుకున్న డి ఎల్ పిఓ రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని, అందుకు కొంత సమయం పడుతుందని తెలిపారు.

కాగా ఈ విషయంపై అధికారికంగా విచారణ జరపడంతో పాటు ఎమ్మెల్యే పేర్కొన్న విధంగా విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో చాలావరకు పనులు చేయకుండానే బిల్లులు చేయించుకుని నిధులు కొల్లగొట్టారని అందుకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు,అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై రికార్డుల ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత పంచాయతీ కార్యదర్శి శివ ప్రకాష్ చారిని " దిశ ప్రతినిధి " వివరణ కోరగా తాను ఎలాంటి రికార్డుల ట్యాంపరింగ్ కు పాల్పడలేదని అన్నారు. అస్వస్థత కలగడం వల్ల ఆస్పత్రిలో చేరి చికిత్స పొందానని, అందువల్లే అన్ని రికార్డులను ఒకేసారి కొత్తగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణకు సకాలంలో అందించలేకపోయానని తెలిపారు.